ప్రజాశక్తి

గురువారం 5 సెప్టెంబర్ 2024 8 పేజీలు





శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

కోవూరు సుగర్ ఫ్యాక్టరీ స్థలంపై కన్ను..!

ఇసుక డంపింగ్ యార్డ్‌కు ప్రయత్నం -అధికారులపై టిడిపి నేతల ఒత్తిడి

ఇసుక డంపింగ్ యార్డుకు కోవూరు సుగర్ ఫ్యాక్టరీ స్థలం వినియోగించాలనే అధికారపార్టీ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. కోవూరు సుగర్ ఫ్యాక్టరీ స్థలం ప్రస్తుతం హైకోర్టు పరిధిలో ఉంది. ఇసుక రీచ్‌లను దక్కించుకొని, పోతిరెడ్డిపాడు కేంద్రంగా వచ్చే రీచ్‌లకు సంబంధించి యార్డును ఇక్కడ నుంచి వినియోగించుకోవాలని చూస్తున్నారు. అధికారపార్టీల నేతలు ఇందుకోసం పావులు కదుపుతున్నారు. నెల్లూరు నగరానికి చెందిన టిడిపి నేత, కాంట్రాక్టర్ దీనిని దక్కించుకోడానికి చూస్తున్నారు., కోవూరు రెవెన్యూ, జిల్లా అధికారులపై తీవ్ర ఒత్తిడి తీసుకొస్తున్నట్లు సమాచారం. రైతులకు, కార్మికులకు బకాయిలు చెల్లించకుండా, సుగర్ ఫ్యాక్టరీ భవిష్యత్తు ఏమిటో తెలియకుండా ఉన్న సమయంలో ఈ స్థలం వినియోగించుకోడానికి చూడడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కార్మికుల్లోను ఆందోళన వ్యక్తమవుతోంది.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక విషయంలో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయలేదు. ఆగస్టు 8న ఉచిత ఇసుక విధానం ప్రకటించినప్పటికీ నిర్వహణలో అనేక లోపాలు కనిపిస్తున్నాయి. గత ప్రభుత్వంలో పల్లెపాడు, మ(ద్రి)పాడు, మినగల్లు వద్ద రిచ్‌లు ఏర్పాటు చేశారు. అనేక చోట్ల స్టాక్ పాయింట్ పెట్టారు. ప్రస్తుతం ఒక్క మద్రిపాడు స్టాక్ పాయింట్ నుంచి మాత్రమే ఇసుక రవాణా జరుగుతోంది. వినియోగదారులకు ఇసుక అందుబాటులోకి రావడం లేదు. భవన నిర్మాణ కార్మికులు, యజమానులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం జిల్లాలో రీచ్‌లను ఫైనల్ చేయడానికి సిద్ధమవుతోంది. పల్లెపాడు, మినగల్లు వద్ద ఉన్న రీచ్‌లతోపాటు సంగం ప్రాంతానికి సంబంధించి పోతిరెడ్డిపాడు వద్ద మరో రీచ్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిసింది. కోవూరు నియోజకవర్గ పరిధిలోని పోతిరెడ్డిపాడు రీచ్‌లో ఇసుక తీసి, కోవూరు సుగర్‌ఫ్యాక్టరీ వద్ద డపింగ్ యార్డ్‌ను ఏర్పాటు చేయాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. ఇక్కడ నుంచి నెల్లూరు, చుట్టుపక్కల ప్రాంతాలకు ఇసుక సరఫరా చేస్తారు. ప్రస్తుతం పోతిరెడ్డిపాళెం 14 గదుల వద్ద ర్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ రీచ్‌లను దక్కించుకోడానికి టిడిపి నేతలు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. నెల్లూరు నగరానికి చెందిన టిడిపి నేత, కాంట్రాక్టర్ ఇందుకోసం పావులు కదుపుతున్నట్లు తెలిసింది. అధికారపార్టీ నేతలు పూర్తి అండదండలు ఉండడంతో తానే రీచ్ తీసుకుంటానని, అందుకోసం డంపింగ్ యార్డ్‌కు స్థలం అనువైనది కావాలనే పట్టుపడుతున్నట్లు తెలిసింది. కోవూరు తహశీల్దారులు ఉన్నతాధికారులకు సిఫార్సులు చేసినట్లు తెలిసింది..



కోవూరు సుగర్ ఫ్యాక్టరీ (ఫైల్)

కోవూరు సుగర్ ఫ్యాక్టరీ స్థలంపై కన్ను..!

కోవూరు సుగర్ ఫ్యాక్టరీ ఒకప్పుడు దీని పరిధిలో సుమారు 96 ఎకరాలు స్థలం ఉండేది. ఇటీవల నెల్లూరు-ముంబయ్ జాతీయ రహదారి కోసం 6 ఎకరాల వరకు ప్రభుత్వం తీసుకున్నట్లు సమాచారం. 20 సంవత్సరాల కిందట ▶ 2లో

టపాసుల గోడౌన్‌లో అగ్నిప్రమాదం.. వాచ్‌మెన్ మృతి ▶ 4లో

కోడూరు బీచ్‌లో నిమజ్జనాలు నిషేధం ▶ 7లో

కందుకూరు మున్సిపాలిటీలో రచ్చ..రచ్చ..! ▶ 2లో

ప్రాజెక్టుల పేరు మార్పు సరికాదు

వైసిసి నేతల ఆగ్రహం - వరద బాధితులకు రూ.50 లక్షలు విరాళం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : నెల్లూరు, సంగం బ్యారేజీపేర్లు మార్పు చేయాలని ప్రయత్నం చేయడం సరికాదని వైసిపి నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం వైసిపి జిల్లా కార్యాయ లంలో మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు పి. చంద్రశేఖర్‌రెడ్డిలు మీడియాతో మాట్లాడారు. సంగం, పెన్నా బ్యారే జీలకు మేకపాటి గౌతమ్‌రెడ్డి, నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి పేర్లు కొనసాగించాలని డిమాండ్ చేశారు. పేర్లు మార్చు చేయడాన్ని ప్రజలు అసహ్యహించు కుంటున్నారన్నారు.



మీడియాతో మాట్లాడుతోన్న మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి

ఉన్న సాగునీటి పనులు పూర్తి చేసి, రైతులకు లేకుండా చూడాలి. ప్రభుత్వ చర్యలు దుర్మార్గమైనవని తెలిపారు. ఈ రెండు ప్రాజెక్టులకు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చెరగని ముద్ర వేశారన్నారు. ఆ సమయంలోనే శ్రీసిటీ, కృష్ణపట్నం పోర్టు, సంగం బ్యారేజీ, నెల్లూరు ▶ 2లో

వరద బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-కందుకూరు : ఎపిలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలు విజయవాడను ముంచెత్తడంతో జనజీవనం స్తంభించిన సంగతి తెలిసిందే. వరదల్లో చిక్కుకున్న ప్రజలకు సహాయార్థం కందుకూరు నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు వరద సహాయార్థం రూ లక్ష డిడిని కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ కు బుధవారం అందించారు.



వరద బాధితులకి ఆర్థిక సాయం అందిస్తున్న వైసిపి నాయకులు

శ్రీపూజ మాట్లాడుతూ వరదల్లో చిక్కుకున్న ప్రజలకు సహాయం చేయాలనే ఆలోచనతో ఆర్థిక సహాయం అందించటం అభినందనీయమని తెలిపారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో వలేటివారిపాలెం జడ్పిటిసి ఇంటూరి భారతి (ఇంటూరి హరిబాబు) , కందుకూరు జడ్పిటిసి తొట్టెంపూడి అనసూర్యమ్మ (తొట్టెంపూడి శ్రీనివాసరావు), కందుకూరు ఎంపిపి ఇంటూరి సుశీల (ఇంటూరి మాధవరావు), విక్కిరాల పేట సర్పంచ్ గంగవరపు సునంద(గంగవరపు వెంకట్రావు), కొండి కందుకూరు సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య, పాలూరు దొండపాడు మాజీ సర్పంచ్ గోసల వెంకా రెడ్డి, ఉలవపాడు కీర్తి చిరంజీవి, ఏకాంబరం విశ్వనాథం పాల్గొన్నారు.

'టిఆర్ఆర్'లో ఇండక్షన్ ప్రోగ్రామ్

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గానూ నూతనంగా చేరిన విద్యార్థులకు డిగ్రీ కళాశాలకు పరిచయం చేసే ఇండక్షన్ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇప్పటివరకు ఇంటర్ కళాశాలలో ఉన్న విద్యార్థులకు డిగ్రీ విద్యను, కళాశాల విద్య యొక్క ప్రాధాన్యతను, ఇక ఇకనుంచి విద్యార్థినీ విద్యార్థులు తమ లక్ష్యాన్ని ఎలా నిర్దేశించుకోవాలో తెలియజేసే ఇండక్షన్ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవికుమార్ ప్రారంభించారు. రవి కుమార్ ఈ విద్యా సంవత్సరం నూతనంగా చేరిన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ తమ కళాశాలలో ఉన్న అనేక సదుపాయాల గురించి వివరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండల నరేంద్ర, ఇండక్షన్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ ఫిజికల్ డైరెక్టర్ శ్రీ కే కరుణకుమార్, డాక్టర్ కె సుజాత ఉన్నారు.

కోవూరు సుగర్ ఫ్యాక్టరీ స్థలంపై కన్ను..!

మొదటి పేజీ తరువాయి

ఫ్యాక్టరీ మూతపడింది. ఆధునీకరించకపోవడంతో పాడైయింది. ఇక్కడ పనిచేసే కార్మికులకు ఇప్పటికీ పూర్తి స్థాయిలో న్యాయం జరగలేదు. రైతులకు బకాయిలున్నట్లు సమాచారం. ఈ ఫ్యాక్టరీ పునరుద్ధించాలని రైతు సంఘం నాయకులు, సిపిఎం సీనియర్ నాయకులు కీర్తిశేషులు జక్కా వెంకయ్య కోర్టును ఆశ్రయించారు. ప్రస్తుతం ఈ వ్యవహారం కోర్టులో ఉంది. ఈ క్రమంలో ఈ స్థలాన్ని ఇసుక డంపింగ్ యార్డ్ కోసం అధికారపార్టీ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. మండల, జిల్లా అధికారులపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే జరిగితే సుగర్ ఫ్యాక్టరీ స్థలం ఏదొక అవసరం అంటూ పక్కదారి పట్టే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఏం జరుగుతుందో చూడాలి.

ప్రాజెక్టుల పేరు మార్పు సరికాదు

(మొదటి పేజీ తరువాయి)

బ్యారేజీలకు ప్రారంభమైన విషయం మరిచిపోకూడదన్నారు. నెల్లూరు బ్యారేజీకి టిడిపి ప్రభుత్వం రూ.88 కోట్లు ఖర్చు చేస్తే.. వైఎస్‌రాజశేఖర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాలు కలిసి రూ.174 కోట్లు ఖర్చు చేశాయని తెలిపారు. సంగం బ్యారేజీ కు టిడిపి ప్రభుత్వం రూ.85 కోట్లు ఖర్చు చేస్తే వైఎస్ ఫ్యామిలీ రూ.160 కోట్లు ఖర్చుచేసి ప్రాజెక్టును పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ రెండు బ్యారేజీలకు రూపకల్పన చేసి లక్ష ఎకరాలకు సాగు, తాగు నీరు అందించిన ఘనత వైఎస్.ఆర్., జగన్‌లదేనన్నారు. రాజకీయాల్లో మచ్చలేని నేతలు నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మేకపాటి గౌతమ్ రెడ్డిలని పేర్కొన్నారు. రెండు బ్యారేజీలకు గౌతమ్ రెడ్డి, నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి పేర్లు పెట్టడం సమంజసమని తెలిపారు. నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి టిడిపికే ఎక్కువ సేవా చేశారని .. అలాంటి మహనీయుని పేరు తొలగించడం సిగ్గు చేటన్నారు. ఇప్పటికైనా టిడిపి ప్రభుత్వం నెల్లూరు, సంగం బ్యారేజీల పేర్ల మార్పు ప్రక్రియకు స్వస్తి పలకాలని కోరారు. మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి వరదబాధితుల కోసం రూ.50 లక్షలు విరాళం ప్రకటించారు. ఎపికి రూ 25 లక్షలు, తెలంగాణాకు రూ.25 లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు. విలేకర్ల సమావేశంలో జెడ్‌పి చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, మాజీ ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి, విజయడెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, నాయకులు ఆనం విజయకుమార్‌రెడ్డి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు మున్సిపాలిటీలో రచ్చ రచ్చ..

మేనేజర్, జూనియర్ అసిస్టెంట్ బాహాబాహీ



ప్రజాశక్తి-కందుకూరు :ఎపిలో మున్సిపల్ ఉద్యోగుల మధ్య అక్క డక్కడా గొడవలు బైటపడుతు న్నాయి. ఇటీవల జరిగిన పిఠాపురం మున్సిపల్ అధికారులు గొడవ మరువక ముందే కందుకూరు మున్సి పాలిటీలో మరో ఘటన చోటుచేసుకుంది. పెండింగ్ ఫైల్లు క్లియరెన్స్ చేయాల్సిన విషయంలో కందుకూరు మేనేజర్, జూనియర్ అసిస్టెంట్ మధ్య గొడవ మొదలైంది. అదికాస్త తారాస్థాయికి వెళ్లి కొట్టుకునే వరకు దారితీసింది. పుల్లుగా మద్యం మత్తులో ఉన్న జూనియర్ అసిస్టెంట్ వారి బంధువు ఇష్టానుసారం రెచ్చిపోయారు. మేనేజర్‌ను పిడిగుద్దులు గుద్ది చొక్కా చించి కాలర్ పట్టుకుని అతని సీటు నుంచి బయటకు లాగినట్టు తెలిసింది. ఘటనతో నివ్వెర పోయిన కార్యాలయం సిబ్బంది వారిని బలవంతంగా పక్కకు తప్పించారు. గొడవ శతిమించడంతో మున్సిపల్ అధికారులు పోలీసులను పిలిపించారు. కార్యాలయానికి చేరుకున్న పోలీసులు మద్యం మత్తులో ఉన్న ఉద్యోగి, ఉద్యోగి బంధువును పోలీసు స్టేషనుకు తరలించారు.

మూడు రోజుల ముందు కూడా..

మూడు రోజుల కిందట కూడా ఓ పాత కాంట్రాక్టర్ ఇద్దరు మున్సిపల్ అధికారులపైకి దురుసుగా వెళ్లి నానా హంగామా చేసాడని తెలిసింది. కార్యాలయం పైన ఉన్న ఆఫీసులోకి వెళ్ళి ఆ అధికారిని నానా మాటలు మాట్లాడి ఆ అధికారికి వార్నింగ్ ఇచ్చాడని తెలిసింది. పోతూపోతూ కింద ఆఫీసులో మరో అధికారికి కూడా వార్నింగ్ ఇచ్చి కార్యాలయంలో ఎలా పని చేస్తారో చూస్తా అంటూ హెచ్చరించినట్లు తెలిసింది.

ఆర్యవైశ్యుల సమావేశం చర్చనీయాంశం

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని టిడిపి ఆర్యవైశ్యులలోని ఓవర్గం బుధవారం సమావేశం నిర్వహించడం ప్రాధ్యాత సంతరించుకుంది. కందుకూరు జనార్దన స్వామి దేవాలయంలో పట్టణంలోని ఆర్యవైశ్య ప్రముఖులు సమావేశమై కొద్ది రోజుల కిందట కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో జరిగిన గొడవ తదనంతరం ఏర్పడిన పరిణామాలపై చర్చించారు. దేవాలయంలో జరిగిన గొడవ విషయమై పబ్బిశెట్టి వరద రాజా అనే వ్యక్తి ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు, మాజీ శాసనసభ్యులు దివి శివరాం కు వివరించారు. సమస్యను పరిష్కరించాలని కోరారు. సమస్యను ఆర్యవైశ్య పెద్దలు కొంత పరిష్కారం చేసినప్పటికీ వాట్సాప్ గ్రూపులో తనపై తప్పుడు ప్రచారం చేశారని ఆ విషయం పరిష్కరించాలని నాయకులను కోరారు. సమస్య పరిష్కారం కాకపోవడంతో ఆర్యవైశ్యులు కొందరు ఈ విషయంపై చర్చించటానికి జనార్ధన్‌స్వామి గుడిలో సమావేశం నిర్వహించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్యవైశ్యులు మెజార్టీ సెక్షన్ తెలుగుదేశం పార్టీకి మద్దతు పలికింది. ఈ సమావేశం నిర్వహించడం ద్వారా టిడిపిలో మరో ఆర్యవైశ్య గ్రూపు ఏర్పడుతున్నట్లు సంకేతాలు కనిపిస్తున్నాయి.

వరద రాజకీయాలు సరికాదు : టిడిపి

ప్రజాశక్తి-నెల్లూరు :నిజంగా వరద బాధితుల పట్ల జగన్మోహన్ రెడ్డికి ప్రేమ, అభిమానం ఉంటే.. సిఎం చంద్రబాబు నాయుడు కు పోటీగా సహాయక చర్యల్లో పాల్గొనాలని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి సవాల్ విసిరారు.



మాట్లాడుతున్న కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి

బుధవారం నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విపత్కర సమయంలో వరద రాజకీయాలు చేయడం సరికాదన్నారు. ఇసుక అక్రమ రవాణా చేసి దోచుకున్న నగదు వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి, ఆయన సతీమణి వైఎస్ భారతీ రెడ్డికి మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ అందించేవారని ఆరోపించారు. బుడమేరు వాగు కు గేట్లు ఉంటాయని.. జగన్ వ్యాఖ్యానిం చడం ఆయన అజ్ఞానానికి నిదర్శనం అంటూ ఎద్దేవా చేశారు. వాగుకు, నదికి జగన్మోహన్ రెడ్డికి తేడా తెలియదంటూ కామెంట్ చేశారు. 74 ఏళ్ల వయసులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పగలు రాత్రి తేడా తెలియకుండా వరద సహాయక చర్యల్లో పాల్గొంటుంటే.. మాజీ ముఖ్యమంత్రిగా నువ్వేం చేసావో చెప్పాలంటూ ఆయన ప్రశ్నించారు. సీఎం చంద్రబాబు గురించి అసత్యపు ఆరోపణలు చేస్తే జగన్మోహన్‌రెడ్డిని ప్రజలు ఛీత్కరించుకుంటారన్నారు.

వరద బాధితులు కోసం చేయూత

విజయవాడ వరద బాధితుల సహాయార్థం తన కుటుంబం తరపున రూ.10 లక్షల లోపు ఆర్థిక సాయాన్ని ప్రకటిస్తున్నట్లు కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి స్పష్టం చేశారు. బాలయ్య బాబు ఆశీస్సులతో ఆర్థిక సాయాన్ని చంద్రబాబుకి అందజేస్తున్నట్లు వెల్లడించారు. విజయవాడ ప్రజల కోసం మనసున్న దాతలు ముందుకు రావాలని, విరివిరిగా ఆర్థిక సాయం ప్రకటించాలని పిలుపునిచ్చారు. మాజీ కార్పొరేటర్ ఉచ్చి భువనేశ్వర్ ప్రసాద్, పిట్టి సత్యనాగేశ్వరరావు, జహీర్, కువ్వారపు బాలాజీ, ముఖ్య నేతలు అంచూరి శ్రీనివాసులు నాయుడు, పసుపులేటి మల్లికార్జున్, తంబి సుజన్, మహేంద్ర రెడ్డి, అజయ్ రెడ్డి ఉన్నారు.

నేత్రదానంపై అవగాహన

నెల్లూరు : ఒక్కరి నేత్రదానం ఇద్దరి జీవితాలకు వెలుగునిస్తుందని, ప్రతిఒక్కరూ నేత్రదానంపై అవగాహన కలిగి అంధత్వ నివారణకు తమవంతు కషి చేయాలని కలెక్టర్ ఒ.ఆనంద్ పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టర్ తన ఛాంబర్లో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన జాతీయ నేత్రదాన పక్షోత్సవాల వాల్‌పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈనెల 8వ తేదీ వరకు జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ శార్వాణి తెలిపారు. డిఎంహెచ్‌ఒ డాక్టరు ఎం.పెంచలయ్య, డిసిహెచ్ ఎస్ రమేష్ నాథ్, బి. శ్రీనివాసరావు, గురవయ్య ఉన్నారు.

నేత్రదానం చేసి మళ్లీ జీవించొచ్చని జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ డా.ఎం. శార్వాణి అన్నారు. 39వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను పురస్కరించుకొని బుధవారం, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ,కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో వేదాయపాలెం, చైతన్యపురిలోని శ్రీదుర్గా కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌లో జరిగిన నేత్రదానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. డాక్టరు ఎం. శార్వాణి మాట్లాడారు. శార్వాణి ని, శ్రీనివాస రావుని ఘనంగా సన్మానించారు. దుర్గా కాలేజ్ ఆఫ్ నర్సింగ్ వ్యవస్థాపకులు చవ్వా దుర్గారెడ్డి, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ మెంబర్ ఇరగబోయిన శ్రీనివాసరావు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ రాష్ట్ర అధ్యక్షులు కుడుముల సుబ్బారావు ఉన్నారు.



కందుకూరులో..

ప్రజాశక్తి -కందుకూరు : 39వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా కందుకూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో నేత్రదాన పక్షోత్సవాల సదస్సు ను మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శకుంతల ఆధ్వర్యంలో బధవారం నిర్వహించారు. ప్రభుత్వ కంటి డాక్టర్ సౌమ్య స్రవంతి పాల్గొని మాట్లాడారు. సదస్సు అనంతరం 30 మంది నేత్రదానానికి అంగీకార పత్రాలు ప్రభుత్వ కంటి డాక్టర్ సౌమ్య స్రవంతి గారికి అందించడం జరిగింది. ఈ సదస్సులో డాక్టర్ ఇంద్రాణి, డాక్టర్ వెంకటరెడ్డి, డాక్టర్ కళ్యాణ్, ఇతర వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



కమిషనర్ అనూషకు అభినందనలు తెలుపుతున్న టిడిపి నాయకులు

కమిషనర్ అనూషకు అభినందనలు

ప్రజాశక్తి -కందుకూరు :కందుకూరు మున్సిపల్ కమిషనర్‌గా బుధవారం బాధ్యతలు స్వీకరించిన కొర్రపాటి అనూషను టిడిపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిసిన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది. పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, ఉపాధ్యక్షుడు వడ్డేళ్ల రవిచంద్ర, రాష్ట్ర బిసి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ సలాం, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు సవిడిబోయిన వెంకటకృష్ణ మాజీ కౌన్సిలర్లు మహర్షి శ్రీను, తలమంచి బ్రహ్మయ్య, నాయకులు షేక్ రూబీ, షేక్ ఫిరోజ్, ముప్ప వరపు వేణు, గుమ్మా శివ, కంద్రా నరసయ్య తదితరులు కమిషనర్‌ను కలిశారు.



సిపిఎం ఆవిష్కరిస్తున్న నాయకులు

మౌలిక వసతులు కల్పించాలి : సిపిఎం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణం, జనార్దన్ కాలనీలోని సిపిఎం శాఖ మహాసభ బుధవారం జరిగింది. ఈ మహాసభకు టి వెంకట్రావు అధ్యక్షత వహించారు. శాఖ కార్యదర్శి ఎం పద్మ శాఖ పరిధిలో కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. సిపిఎం పట్టణ కార్యదర్శి ఎస్ ఏ గౌస్ ,పట్టణ కమిటీ సభ్యులు ఎస్.కె మల్లిక ,ఎస్కే అస్మా పాల్గొని మాట్లాడారు. ఎం పద్మ ను శాఖ కార్యదర్శిగా తిరిగి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎం పద్మ మాట్లాడుతూ ఉప్పు చెరువు, జనార్ధన కాలనీ ,గిరిజన సంఘం, ఏకలవ్య నగర్ ,జి ప్లస్ నివాస ప్రాంతాల్లో ఉన్న సమస్యలు పరిష్కరం చాలని, మౌలిక వసతులు కల్పించాలని తీర్మానాలు చేసినట్లు తెలిపారు. ఎస్ పవన్ కుమార్ ఎం ప్రసాద్ బాబురావు పాల్గొన్నారు. శాఖ పరిశీలకులుగా హాజరైన ఎస్‌కె మున్వర్ సుల్తాన్ మాట్లాడారు. నగరంలో నెలకొన్న పలు సమస్యలపై తీర్మానాలు చేశారు. ఉప్పు చెరువులో సిపిఎం జెండాను సీనియర్ సభ్యులు ఎస్‌కె కాశమ్మ ఆవిష్కరించారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు రమేష్ ఎంపిక

ప్రజాశక్తి-కందుకూరు :మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పలుకూరులో పనిచేస్తున్న పవని రమేష్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ కార్యాలయం నుంచి ఉత్తర్వులు విడుదలయ్యాయి.. రమేష్ ను పాఠశాల ఉపాధ్యాయులు, మండల విద్యా శాఖ అధికారులు, కార్యాలయ సిబ్బంది, వివిధ ఉపాధ్యాయ సంఘ నాయకులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.



పవని రమేష్

మట్టి గణపతి బొమ్మలు పంపిణీ

ప్రజాశక్తి-కావలి

కావలి జనసేన పార్టీ కార్యాల యంలో బుధవారం వినాయక చవితి పండుగ సందర్భంగా జనసేన పార్టీఅధినేత,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పర్యావరణ పరిరక్షణకు అనుగుణంగా 1000కి పైగా బంకమట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను కావలి జనసేన పార్టీ ఇంచార్జ్ అళహరి సుధాకర్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ ఇటీవల తమ అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా కావలి నియోజకవర్గంలో



మట్టి ప్రతిమలను అందజేస్తున్న దృశ్యం

ఆక్సిజన్ ఇచ్చే వేలాది మొక్క లను అంతటా పంపిణీ చేయడం జరిగిందన్నారు. వినాయక చవితి సందర్భంగా వాతావరణాన్ని కాలుష్యం చేయకుండా ఉండాలని ఉద్దే శంతో బంక మట్టి వినాయక ప్రతిమలను నియోజకవర్గ ప్రజలకు అందించడం జరుగు తుంద న్నారు. ఈ బంక మట్టి వినాయక విగ్రహాలలోఆక్సిజన్ విడుదల చేసే వివిధ రకాల మొక్కలు వచ్చేలావిత్తనాలను ఉంచడం జరిగిం దన్నారు. విగ్ర హాలనునీట ిలోకాకుం డాభూమి లో నిమజ్జనం చేస్తే,అక్కడ చెట్టు వస్తుందన్నారు.ఈ అవకాశాన్ని కావలి ప్రజలు, జనసేన నాయకులు, జనసైని కులు, వీరమహిళలు సద్విని యోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమములో కో ఆర్డినేటర్ సుధీర్, నాయకులు శ్రీను, మండ శ్రీను, కొప్పోలు లక్ష్మి, ఇంటూరి ప్రసన్న, యామిని తదితరులు పాల్గొన్నారు.

లాభాల బాటలో పేడూరు సొసైటీ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని పేడూరు సహకార బ్యాం క్ లాభాల బాటలో పయనిస్తోందని జిల్లా సహకార బ్యాంక్ మేనేజర్ గురప్ప తెలిపారు. బుధవారం పేడూ రు సొసైటీలో ఆ ధ్వర్యంలో మహా జనసభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గురప్ప హాజరయ్యా రు. .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేడూరు సొసైటీ లాభాల బాటలో నడుస్తోందన్నారు. ఈ మేరకు అక్టోబర్ 2వ తేదీ నాటికి పేడూరు సొసైటీ కం ప్యూట రైజేషన్ దిశగా అన్ని వసతు లు సమకూర్తాయని మేనేజ ర్ గుర ప్ప తెలిపారు. రైతులు కోరిన మేర కు అనువైన



మాట్లాడుతున్న మేనేజర్ గురప్ప

ప్రాంతాలు లభించిన వెంటనే గిడ్డంగుల నిర్మాణాలు చే ప డుతామన్నారు, మండల వ్యవసా యాధికారి శిరీష రాణి మాట్లాడు తూ రసాయనిక ఎరువులు తగ్గిం చుకొని జీవన ఎరువులు వాడాలని సూచించారు. ఇఫ్కో ప్ర తినిధి లక్ష్మీ నారాయణ నానో యూరియా ప్రాధా న్య త ఇన్సూరెన్స్ సదుపాయాలు వి వరించారు. సభ్యులు కో రిన సూచన లు అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంక్ ప్రతి నిధులు, రవి ప్రకాష్, మోహన కృష్ణ, శివకుమార్, కళ్యాణ చక్రవర్తి, సిఇఒ రమ ణమూర్తి, సొసైటీ సభ్యులు సోమిరెడ్డి రేవంత్ రెడ్డి,పోత న, సోమశేఖర్ రెడ్డి. దేవుళ్ళ శ్రీనివాసుల రెడ్డి, నారాయ ణ మొద్దు శ్రీనివాసు లు, పోతన తదితర సొసైటీ సభ్యు లు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-కావలి: కావలి పట్టణంలో బుధవారం స్థానిక రైల్వేరోడ్డు ఉన్నజర్నలిస్ట్ క్లబ్.కార్యాలయంలోఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాదంశెట్టి.శేఖర్ బాబు, జిల్లా అధ్యక్షులు మనపాటి.చక్రవర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి గర్రె. వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కావలి డివిజన్ పరిధిలో ఉన్న (ఏపీజె యూ) జర్నలిస్టులు ఆంధ్రప్రదేశ్. జర్నలిస్టుల యూనియన్ సభ్యులకు యూనియన్‌ని బలోపేతం చేసేందుకు డివిజన్ పరిధిలో ఐదు మంది సభ్యులను నియమించారు. గౌరవ అధ్యక్షులు, ఉప ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులను నియమిం చడం జరిగింది. త్వరలో జరగబోయే జిల్లా మీటింగ్‌లో పూర్తి కార్యవర్గాన్ని ఎన్నుకుంటారని తెలిపారు..

విజయవాడకు తరలిన పారిశుధ్య కార్మికులు

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రభుత్వ ఆదేశాల మేరకు నగర నగరంలోని పారిశుధ్య కార్మికులు విజయవాడ వెళ్లారు. బుధవారం కార్పొరేషన్ కార్యాలయం నుంచి 5 బస్సుల్లో నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ సారథ్యంలో విజయవాడ వరద ముంపు ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ పనులు చేపట్టే ందుకు 166 మంది పారిశుధ్య కార్మికులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయం శానిటేషన్ కార్య దర్శులు, మేస్త్రీ వెళ్లారు.

బస్సులను అదనపు కమిషనర్ శర్మద, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్యలు జెండా ఊపి పంపిం చారు. ఇంజనీరింగ్ విభాగం నుంచి ఈ.ఈ చంద్రయ్య, డి.ఈ లు సురేష్, అనిల్ కుమార్ విజయవాడ విధుల్లో పాల్గొంటున్నారు. శానిటేషన్ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ సిబ్బంది పనితీరు భేష్

ప్రజాశక్తి-నెల్లూరు: విజయవాడకు తుఫాన్ సహాయ కార్యక్రమాలను పాల్గొనేందుకు జిల్లా నుంచి వెళ్లిన 200 మంది సిబ్బంది పనితీరు పట్ల ఉన్నతాధికారులు, ఆ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఎస్ఇ వి.విజయన్ పేర్కొన్నారు. బుధవారం ఆయన ఈ మేరకు పత్రికలకు ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష రావు ఆదేశాల మేరకు జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ జిల్లా నుండి విజయవాడకు తుఫాన్ సహాయ కార్యక్రమాలను పాల్గొనేందుకు 200 మందిని పంపామన్నారు.



విద్యార్థినిని అభినందిస్తున్న దృశ్యం

విద్యార్థినికి ప్రోత్సాహక బహుమతి

ప్రజాశక్తి-కోవూరు:టిఎన్‌సి పూర్వ విద్యార్థిని గౌరీ విఐటిలో ఉచితంగా సీటు సాధించడం పట్ల అమె ను కళాశాల ప్రిన్సిపల్ సిక్కిందర్ నాన్ టీచింగ్ అధ్యాపకులు సంయక్తంగా కలిసి గౌరీకి అభినందనలు తెలిపి 20వేల రూపాయల ను ప్రోత్సాహక నగదు బహుమతి అందజేశారు.బుధవారం కళాశాల్లో జరిగిన కార్యక్రమంలో భాగంగా మిగతా 16మందికి 2వేల రూపాయలు చొప్పున నగదును అందించి బ్యాగ్ లను ట్రాలీ లను బహుమతిగా అందజేశారు. గత ఏడాది అత్యధిక మార్కులు సాధించిన దిల్‌షాద్ కు అధ్యాపకులు డి. విజయలక్ష్మి దాతృత్వంలో 2000 వేలు నగదును అందించారు.రసాయనిక శాస్త్రఅధ్యాపకులు శ్రీధర్ సొంత నిధులను 13మంది మెరిట్ విద్యార్థులకు ఒక్కొకరికి 2000వేలు రూపాయలు నగదును అందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎల్ సి రమణా రెడ్డి పాల్గొని ఉత్తమ మార్కులు సాధించిన వారికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు మోటార్ దొంగలు అరెస్ట్.

ప్రజాశక్తి-కోవూరు:రైతుల మోటార్లను దొంగిలిస్తూ వారికి కంటి మీద కునుకులేకుండా చేస్తున్న ఇద్దరు దొంగలను కోవూరు సిఐ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కోవూరు ఎస్ఐ రంగనాథ్ గౌడ్ బుధవారం అరెస్ట్ చేసినట్లు పేర్కొ న్నారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. ఇందుకూరుపేట మండలం, పున్నూరుకు చెందిన ఇద్దరు మిత్రులు ఎగురు రాజేష్, బద్దిపూడి శ్యాం సుందర్లు ఆటోను నడుపుకుని జీవనం సాగిస్తున్నారు. చెడు వ్యసనాలకు బానిసలుగా మారిన వీరు రైతుల పొలాల్లో ఉన్న నీటి మోటార్లను, ట్రాన్స్ఫార్మర్ లను దొంగిలించి వాటిని పగులగొట్టి వాటిలోని రాగిని అమ్ముకుని జల్సాలు చేసేవారు. దీంతో రైతులు తీవ్రమైన ఆందోళనకు గురయ్యేవారు. రైతుల నుంచి రాబడిన ఫిర్యాదులను మేరకు కోవూరు పోలీసులు దొంగలపై ప్రత్యేక నిఘా పెట్టి వారిని పట్టుకునిబుధవారం వారిద్దరిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి సుమారు రూ.4 లక్షల విలువైన 12 నీటి మోటార్లు, 20 కేజీల రాగిని, ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రంగనాథ్ గౌడ్ పేర్కొన్నారు.



ఎస్ఐకు సన్మానం

ప్రజాశక్తి - లింగసముద్రం

:లింగసముద్రం నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ సుభానిని మేదరమెట్ల పాలెం సర్పంచ్ కూరపాటి మాధవి భర్త తెలుగుదేశం పార్టీ నాయకులు కూరపాటి శ్రీనివాసులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. ఆయన వెంట మేదరమెట్ల పాలెం గ్రామ టిడిపి అధ్యక్షులు కూరపాటి విజయభాస్కర్ ఉన్నారు. మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బోడి సురేష్ కూడా ఎస్ఐని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంఆర్‌పిఎస్ మండల కమిటీ బృందం ఎస్ఐను మర్యాద పూర్వకముగా కలిసి సత్కరించారు.ఆ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు జలదంకి నరసింగరావు మాదిగ, మండల అధ్యక్షులు కత్తి మధు మాదిగ.,మనోహర్ మాదిగ, సీనియర్ నాయకులు డొక్కా తేజ కత్తి సురేష్ నాయకులు యడవల్లి రాము జడ బిన్నీ, కిషోర్, కిరణ్, ప్రవీణ్ ఉన్నారు.

టపాసుల గోడౌన్‌లో అగ్నిప్రమాదం

- వాచ్‌మెన్ సుబ్బయ్య మృతి
- బాధిత కుటుంబానికి ఎంఎల్ఎ కోటంరెడ్డి పరామర్శ

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలో మంగళవారం అర్ధరాత్రి సమయం దాటిన తరువాత భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈ అగ్నిప్రమాదం రూరల్ నియోజకవర్గం కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు కాలనీ ప్రాంతంలో భవాని టపాసుల గోడౌన్‌లో సంభవించింది. ఈ ప్రమాదం షార్టు సర్క్యూట్ వల్ల జరిగిందా.. లేక మరే ఇతర కారణాల వల్ల చోటు చేసుకుందా.. అన్నది పోలీసు విచారణలో తెలాల్సి ఉంది. ఈ ప్రమాదం వల్ల గోడౌన్‌లో నిల్వ చేసి ఉన్న బాణసంచా ఉదయం 6 గంటల వరకు పేలుతూనే ఉన్నది. ఏదేమైనప్పటికీ ఈ ప్రమాదంలో టపాసుల గౌడన్‌కు వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న సుబ్బయ్య అనే వ్యక్తి ఘటనా స్థలం వద్దనే మృతి చెందాడు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఘటనా స్థలం వద్దకు ఎడిఎఫ్ఒ ఎస్.వేణుగోపాల్‌రావు తన సిబ్బంది సహాయంతో 4



ప్రమాదానికి గురైన టపాసుల గోడౌన్

ఫైర్ ఇంజన్లతో చేరుకున్న సిబ్బంది మంటలను అదుపు చేసేందుకు విశ్వప్రయత్నం చేశారు.

ఇలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటాం..

రూరల్ నియోజకవర్గం పరిధిలోని 24వ డివిజన్ కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో టాపాసుల గోడౌన్ అగ్ని ప్రమాదానికి గురైన సమాచారం తెలుసుకున్న రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి హుటాహుటిన ఘటనా స్థలం వద్దకు చేరుకున్నారు. ఈ ప్రమాదంలో వాచ్‌మెన్ మృతి చెందిన విషయం తెలుసుకొని ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందజేసేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దురదృష్టవశాత్తు ఈ ప్రమాదం జరిగిందని, నగరంలోని మిగిలిన టపాసుల గోడౌన్ విషయంలో అధికారులు అన్నీ జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అగ్నిమాపకశాఖ అధికారులు టపాసుల గోడౌన్లను సమగ్రంగా పరిశీలించి అన్ని రకాల భద్రత చర్యలు చేపడుతున్నారా లేదో చూడాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో 24వ డివిజన్ టిడిపి ఇన్‌ఛార్జ్ అరవ శ్రీనివాసులు, కుల్లూరు రాఘవేంద్ర, హృదయ్ కుమార్, శ్రీధర్ రెడ్డి, సలీం, బత్తల రాము, ఉడతా సుధాకర్, చెందులూరు సుధాకర్, రాజా, రవి, నాగార్జున, భాస్కర్, చింతగుంట వెంకట శేషయ్య, వడ్లపూడి సుమన్, వెంకటరమణయ్య, రియాజ్, రమేష్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



వంతెనకు తాత్కాలిక మరమ్మతులు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మండలంలోని డేవిస్‌పేటలోని వంతెన శిథిలావస్థకు చేరడంతో గతంలో ఆ వంతెనపై అనేక ప్రమాదాలు చోటుచేసుకు న్నాయని, వాటి నివారణకు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి టిడిపి నాయకుల అభ్యర్ధనలతో, ఎంఎల్ఎ సొంత నిధులతో వంతెనకు బుధవారం తాత్కాలిక మరమ్మతు పనులను ప్రారంభించారు. టిడిపి నాయకులు చెంచుకిషోర్ బాబు పర్యవేక్షణలో వంతెన వెడల్పుకు తుములను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్అండ్‌బి, ఇరిగేషన్ సిబ్బంది వంతెన వెడల్పుకు సంభందించిన అంశాలపై కిషోర్ బాబుతో చర్చించారు. ఈ సందర్భంగా కిషోర్ బాబు మాట్లాడుతూ ప్రజల సమస్యను ఎంఎల్ఎ ప్రశాంతి రెడ్డి అర్ధంచేసుకుని తమ సొంత నిధులతో వంతెనకు మరమ్మతులు చేయడం ఎంఎల్ఎ దాతృత్వానికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో డేవిస్‌పేట టిడిపి నాయకులు తన్నీరు మధు, బొద్దుకూరు సుధీర్, సుమన్ యాదవ్ పాల్గొన్నారు.

కార్మికుల భద్రతపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

పరిశ్రమలో కార్మికుల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా సిఐటియు అధ్యక్షులు టివివి ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని డేవిస్‌పేటలో ఉన్న పరిశ్రమల యాజమాన్యానికి అయాన సిఐటియు నాయకులతో కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో పరిశ్రమలలో జరుగుతున్న ప్రమాదాలను చూస్తుంటే పరిశ్రమల యాజమాన్యాలు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నయో అర్ధమవుతుందన్నారు. అచ్యుతాపురం ఫార్మాసెజ్ ఏషన్షియల్ కంపెనీ దుర్ఘటనలో 17మంది కార్మికులు చనిపోయారని గుర్తుచేశారు. నెల్లూరు జిల్లా పంటపాలెం వద్ద పామాయిల్ కంపెనీలో జరిగిన బారి అగ్ని ప్రమాదంలో ఎవరు లేకపోవడంతో పెనుప్రమాదం తప్పిందన్నారు. స్థానిక ఆక్వా పరిశ్రమలో క్లోరిన్ వాయువు లీకై అనేకమంది కార్మికులు అశ్వస్తకు గురైన సందర్భాలు ఉన్నాయన్నారు. పరిశ్రమలలో సెఫ్టీ ఆడిటింగ్ నిక్కచ్చిగా జరిపి ఆ నివేదికను ఉద్యోగులకు కార్మికులకు బహిరంగంగా ప్రదర్శించాలన్నారు. కార్మికుల భద్రతకు పటిష్టమైన యాజమాన్యాలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, సిఐటియు మండల అధ్యక్షులు చాన్‌బాషా, దయాసాగర్, మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు



శ్రీ నేతాజీ స్కూల్లో చిత్రలేఖన పోటీలు

ప్రజాశక్తి-నెల్లూరు

శ్రీ నేతాజీ పైలెట్ హైస్కూల్లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణారెడ్డి జయంతిని పురస్కరించుకొని చిత్రలేఖన పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలలో పాఠశాల విద్యార్థులందరూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రాలను వివిధ రంగులలో అద్భుతంగా వేశారు. ప్రతి తరగతి విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం విద్యారత్నం శ్రీ నేతాజీ సుబ్బారెడ్డి డైరెక్టర్ డాక్టర్ సుబ్రమ్ ప్రారంభించారు. కార్యక్రమం పాఠశాల డ్రాయింగ్ మాస్టర్ బి.జె. ఎ.శోభన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో నేతాజీ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షురాలు వేదవతి సుబ్బారెడ్డి, పాఠశాల సీనియర్ డైరెక్టర్ నరేందర్ రెడ్డి, డైరెక్టర్ సుబ్రమ్, డాక్టర్ అలేఖ్య, ఎ.ఒ.చెంచయ్య, పాఠశాల హెడ్‌మాస్టర్ ఎస్‌విఎల్ నరసింహారావు, ప్రిన్సిపాల్ జివిఎస్ సుధా, వైస్ ప్రిన్సిపాల్ కె.స్పందన, అకాడమిక్ కోఆర్డినేటర్ ఎం.రమాదేవి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

నిబద్ధతకు నిదర్శనం 'చంద్ర స్కూల్'

ప్రజాశక్తి - బిట్రగుంట

విద్యా బోధన పూర్తిగా వ్యాపార పరమైన ఈ పరిస్థితులలో సాధారణ ఫీజులతో ప్రత్యేకించి ఓ మహిళ పాఠశాలను నిర్వహించడం విశ్లేషకులను సైతం ఆలోచింపజేస్తుంది. ఇదే విషయాన్ని పాఠశాల కరస్పాండెంట్ అరుణాచంద్ర వద్ద ప్రస్తావిస్తే విద్యను సేవా దృక్పథంతో నిర్వహించడమే తన లక్ష్యం అని, దానిలో మరే ఇతర ఆలోచనకు ఆస్కారం లేదని స్పష్టం చేశారు. అలాగని ఫీజులు తక్కువ అని నాణ్యమైన విద్యా బోధనలో ఎక్కడా రాజీపడే ప్రసక్తి లేదని ఆమె తేల్చి చెప్పారు. అందరికీ అందుబాటులో ఉంటే సాధారణ ఫీజులతో విద్యార్థినీ విద్యార్థులకు చక్కని విద్యను అందిస్తున్న విద్యాసంస్థ చంద్ర ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ అనడంలో ఏ మాత్రం సందేహం లేదు. సెప్టెంబర్ 5వ తేదీ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజాశక్తితో ఆమె పలు విషయాలను పంచుకున్నారు.

బోగోలు మండలం సోమేశ్వరపురంలో ఏర్పాటు చేసిన చంద్ర ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ఆర్భాటాలకు పోకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే దిశగా ప్రణాళికాబద్ధంగా.. కేవలం సేవా దృక్పథంతోనే పాఠశాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులు ఎంతో క్రమశిక్షణతో మెలగడం సందర్శకులను సైతం ఆకర్షింపజేస్తోంది. ప్రస్తుతం మారుతున్న విద్యా విధానాలకు అనుగుణంగా తమ అకాడమిక్ ప్రోగ్రామ్‌ను మార్చుకుంటూ మంచి మార్కులు సాధించే దిశగా చక్కని ప్రణాళికతో చంద్ర స్కూల్‌ను రూపొందించినట్లు పలువురు తల్లిదండ్రులు సైతం పేర్కొనడం గమణార్హం. విద్యార్థులు కష్టంగా భావించే మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఇంగ్లీష్ సబ్జెక్టులలో సరళమైన రీతిలో నైపుణ్యం ఉన్న అధ్యాపకులతో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ప్రత్యేకంగా స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులతో పాటు అబాకస్ క్లాసులను కూడా బోధిస్తున్నట్లు తెలిపారు. చంద్ర స్కూల్ ఆవరణలో ఆఫీసు రూమ్ బయట బహిరంగంగా ఫీజులు పట్టికను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ విద్యా విధానం, విద్యాశాఖ అధికారుల ఆదేశాలను తూ.చా. తప్పకుండా చంద్ర స్కూల్‌లో ఏ తరగతికి ఎంత ఫీజు వసూలు చేస్తున్నారన్న పట్టికను ఆఫీసు రూమ్ బయట బహిరంగంగా ఏర్పాటు చేయడం చంద్ర స్కూల్ యాజమాన్యం నిబద్ధతకు నిదర్శనం. ఫీజుల వివరాలను చూసిన వారు ఈ ఫీజులతో పాఠశాల నిర్వహణ సాధ్యమేనా అని పలువురు చర్చించుకోవడం విశేషం.



చంద్ర ఇంగ్లీషు మీడియం స్కూల్

ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికపై హర్షం



ప్రజాశక్తి-ఉదయగిరి : ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కలెక్టరు కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధ్వర్యంలో జరిగే వేడుకలలో మండలానికి చెందిన ఉపాధ్యాయులు ఖాదర్‌భాషా, పఠాన్ సంధాని బేగం దంపతులు ఎంపిక కావడంపై మండల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని బోడబండ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న షేక్.ఖాదర్ భాషా అందించిన ప్రశంసాపూర్వక సేవలకు జిల్లా ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. ఆయన సతీమణి పఠాన్ సంధాని బేగం ఉదయగిరి నార్త్ ప్రాథమిక పాఠశాలలో ఉర్దూ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. ఉర్దూ ఉపాధ్యాయుల విభాగంలో ఆమె ఎంపికయ్యారు. ఇద్దరికీ ఒకేసారి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందడంపై ఉపాధ్యాయులందరూ హర్షంవ్యక్తం చేశారు.


మాసోత్సవాలు నిర్వహిస్తున్న సిబ్బంది

పోషకాహార మాసోత్సవాలు

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని శంకర నగరం గ్రామంలో గర్భిణులకు పోషకాహార మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ అనంతసాగరం ప్రాజెక్ట్ సిడిపిఒ పద్మవతి మాట్లాడుతూ గర్భిణులు తక్కువ ఖర్చులో మనకు అందుబాటులో ఉన్న పోషక ఆహార పదార్థాలు తీసుకోవాలన్నారు. పాలు, గుడ్డు, ఆకు కూరలు లాంటి ఆహార పదార్థాలు ఎక్కువగా తీసుకోవడం వల్ల బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడని, అలాగే గర్భిణులకు రక్తహీనత లేకుండా ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సుపర్‌వైజర్ కాకూరు నాగమణి, అంగన్‌వాడీ వర్కర్‌లు విజయలక్ష్మి, సుప్రజ, గర్భిణులు పాల్గొన్నారు.

జాతీయ విపత్తుగా ప్రకటించాలి

ప్రజాశక్తి-బిట్రగుంట

తెలుగు రాష్ట్రాలలో వరద బీభత్సాన్ని జాతీయ విపత్తుగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలని బోగోలు సిపిఎం కార్యదర్శి తుమ్మల వెంకయ్య పేర్కొన్నారు. వరదలపై మండల సిపిఎం కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి తుమ్మల వెంకయ్య, మండల సిఐటియు కార్యదర్శి చల్లా నరహరి మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా విజయవాడ, గుంటూరుకు వరదలు రావడం ఇదే మొదటిసారి అని, ప్రజలను ఆదుకోవడం లో అధికారులు విఫలమయ్యారని, సిఎం పర్యటన చేస్తున్న అధికారులు మాత్రం బాధ్యతగా పనులు చేయడం లేదని తెలిపారు. వరదలలో ఇప్పటివరకు 57మంది మరణించారని, మరణించిన వారి కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎక్స్‌గ్రేషియో ఇచ్చి ఆదుకోవాలని తెలిపారు. తెలుగు రాష్ట్రాల నుండి ప్రజలచే ఎన్నికైన కేంద్ర మంత్రులు కూడా తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న విపత్తుపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేకపోవడం చాలా బాధాకరమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విపత్తుపై నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని తెలిపారు. వరద బాధితులు ఆదుకునేందుకు సిపిఎం, సిపిఐలు సహాయ నిధిని కలెక్ట్ చేస్తుందని వరద బాధితుల కోసం ప్రతి ఒక్కరూ తమవంతు సహాయాన్ని అందించాలని, బోగోలు సిపిఎం తరఫున కోరుతున్నామ న్నారు. బిట్రగుంట అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు షేక్. నూరుద్దీన్ మాట్లాడుతూ విజయవాడ లో ఆహారం కోసం నిరాశ్రయులై ఆకలి తో అలమటిస్తుంటే వారికి సహాయం చేయకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, గన్నవరం ఎయిర్ పోర్టు దగ్గర రోడ్డు పక్కన దొరికిన ఐదువేల అన్నం ప్యాకెట్లు అందుకు నిదర్శనమని తెలిపారు. స్వచ్ఛంద సేవా సంస్థలు, ఎన్‌డిఆర్‌ఎఫ్ బలగాలు వారి సేవలు అందిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రాత్రి, పగలు పనిచేస్తున్న అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నారని, బాధ్యతగా వ్యవహరించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమం లో కడనూతల సిపిఎం శాఖ కార్యదర్శి పొట్లూరి శ్రీనివాసులు, అహ్మద్ భాషా, కార్తీక్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సిపిఎం నాయకులు



ప్రతిఒక్కరూ సహకారం అందించాలి..

- విజయవాడ 7వ డివిజన్‌లో ఉదయగిరి ఎంఎల్ఎ కాకర్ల సురేష్ పర్యటన

ప్రజాశక్తి-ఉదయగిరి

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్, యువ నాయకుడు మంత్రి నారా ఆదేశాల మేరకు విజయవాడలోని 7వ డివిజన్‌లో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో కలిసి ఉదయగిరి ఎంఎల్ఎ కాకర్ల సురేష్ సహాయక చర్యలను పర్యవేక్షిస్తూ ముంపు బాధితులకు ఆహారం అందజేస్తూ, జరిగిన నష్టాన్ని పరిశీలిస్తూ విస్తృతంగా పర్యటించారు. బుధవారం ముఖ్యంగా అల్లూరి పరమాత్మ వీధి బందుల దొడ్డి సెంటర్ చంద్ర నాగేశ్వరరావు నగర్ తదితర ప్రాంతాలలో ఎంఎల్ఎ కాకర్ల సురేష్ బాధితులకు భరోసా కల్పిస్తూ కనక దుర్గాదేవి ఆలయం మాజీ చైర్మన్ ఐఎఎస్ సూర్యకుమారి 7వ డివిజన్ నాయకులు పడమటి సతీష్ బెల్లంకొండ రమణ, సాయి సాత్విక్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు సాయి, శ్రీనివాసులు, కలిసి సహాయక చర్యలు ముమ్మరం చేశారు. ఘోరమైన విపత్తును ఎదుర్కొనేందుకు ప్రతిఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని వారి కష్టం చెప్పడానికి మాటలు రావడం లేదని కలిసికట్టుగా ఎదుర్కొందామని ఎంఎల్ఎ కాకర్ల సురేష్ పిలుపునిచ్చారు. బాధితులందరికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అండగా ఉంటూ నిరంతరం అధికారులతో సహాయక కార్యక్రమాలపై సమీక్షిస్తున్నారని ఎవరు అధైర్యపడొద్దని బాధితులను తప్పక ఆదుకుంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో మాలపాటి చైతన్య, డివిజన్ వైస్‌ప్రెసిడెంట్ పెనుగొండ శ్రీనివాస్, మధు రెడ్డి, ఎస్‌సిసెల్ వైస్ ప్రెసిడెంట్ దోమకొండ రవికుమార్, మాజీ కార్పొరేటర్ దోమకొండ రత్నాకర్, టిఎన్ఎస్ఎఫ్ జనరల్ సెక్రటరీ రేపాకుల శ్రీనివాస్, మహిళ ప్రెసిడెంట్ కోటా శివలక్ష్మి, స్థానిక టిడిపి నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితుల సహాయార్థం

ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు

- సిఎంఆర్ఎఫ్ ఖాతాకు నగదు చెల్లింపులు చేయవచ్చు

- చెక్కులు, డ్రాఫ్టులు కలెక్టరేట్‌లో డిఆర్ఒకు అందజేయాలి

- కలెక్టర్ ఆనంద్ పిలుపు

ప్రజాశక్తి-నెల్లూరు : భారీ వర్షాలు, వరదలకు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న విజయవాడలోని వరద బాధితుల కోసం ఆహార పదార్థాలు సేకరణకు నెల్లూరు కలెక్టరేట్ కాంపౌండ్‌లోని జిల్లా పౌర సరఫరాల అధికారి (డిఎస్ఒ) కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ ఆనంద్ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న వారు బిస్కెట్లు, బ్రెడ్స్, పాలు, వాటర్ బాటిల్స్ తదితర ఆహార పదార్థాలను స్వచ్ఛందంగా నెల్లూరు కలెక్టరేట్‌లోని జిల్లా పౌర సరఫరాల అధికారి (డిఎస్ఒ) కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్‌లో అందజేసినట్లయితే వాటిని ప్రత్యేక వాహనం ఏర్పాటు చేసి విజయవాడ పరిసరాలలోని బాధితులకు అందజేయనున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఆహార పదార్థాలు అందజేయువారు ఎఎస్ఒ అంకయ్యను ఫోన్ 8500040699 నెంబర్‌ను సంప్రదించాలన్నారు. అలాగే నగదు అందజేయాలనుకునే వారు సిఎం రిలీఫ్ ఫండ్ ఎస్‌బిఐ ఖాతా నెంబరు 38588079208, ఐఎఫ్ఎస్‌సి : ఎస్‌బిఐఎన్ 0018884, సిఎం రిలీఫ్ ఫండ్ యూనియన్ బ్యాంకు ఖాతా నెంబర్ 110310100029039 ఐఎఫ్ఎస్‌సి : యుబిఐఎన్ 0830798 ఎపి సెక్రటేరియట్ వెలగపూడి బ్రాంచి ఖాతాకు చెల్లించవచ్చని తెలిపారు. అలాగే చెక్కు, డ్రాఫ్ట్ రూపంలో అందజేయాలనుకునేవారు కలెక్టరేట్‌లోని డిఆర్ఒకు అందజేస్తే, అన్ని చెక్కులను కలిపి సిఎంఆర్ఎఫ్ ఖాతాకు జమ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. వరద బాధితులకు సహాయం చేయాలనుకునే వారు జిల్లా యంత్రాంగం ఏర్పాటుచేసిన ఆహార పదార్థాల సేకరణ కౌంటర్, సిఎంఆర్ఎఫ్ ఖాతాకు చెల్లింపులు చేసే అవకాశాలను వినియోగించుకోవాలన్నారు.

రెండు బైక్‌లు ఢీ

- అక్కడికక్కడే మృతి చెందిన వ్యక్తి, ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-కలిగిరి



కలిగిరి - సంగం రోడ్డులోని పొగాకు బోర్డు వద్ద ఎదురెదురుగా రెండు బైకులు ఢీకొనడంతో పాదర్తి సుధాకర్ (42) అనే వ్యక్తి మృతి అక్కడికక్కడే చెందిన ఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నెల్లూరు రూరల్ మండలం పాతవెల్లంటి గ్రామానికి చెందిన పాదర్తి సుధాకర్ కలిగిరిలో బేల్దారి పనులు నిమిత్తం వచ్చి పనులు ముగించుకుని తిరిగి సొంతూరుకు వెళు తున్న సమయంలో కలిగిరి పొగాకు బోర్డు వద్ద వెలగపూడి గ్రామానికి చెందిన ఇద్దరు బైక్‌పై వచ్చి ఢీకొట్టారు. దాంతో సుధాకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఢీకొన్న ఇద్దరు గాయాల పాలవగా వారిని స్థానిక ప్రయివేటు హాస్పిటల్‌లో చేర్పించారు. మృతునికి భార్య సుప్రియ, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ మేరకు ఎస్ఐ ఉమాశంకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ఉత్తమ హెచ్‌ఎంగా లక్ష్మీప్రసన్న ఎంపిక

ప్రజాశక్తి-అనంతసాగరం



అనంతసాగరం జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బట్రెడ్డి లక్ష్మీప్రసన్న జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలుగా ఎంపికైంది. గురువారం ఉపాధ్యాయుల దినోత్సవ సందర్భంగా నెల్లూరులోని జిల్లా కలెక్టర్ ఆనంద్ చేతుల మీదుగా డిఇఒ రామారావు ఆధ్వర్యంలో ప్రశంసాపత్రం అందుకోనున్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన బట్రెడ్డి లక్ష్మీప్రసన్నను సహచర ఉపాధ్యాయులు అభినందించారు.



ఆటలపోటీల్లో పాల్గొన్న అధ్యాపకులు

ఆర్ఎస్ఆర్ అధ్యాపకులకు గేమ్స్

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం కడనూతల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఇండోర్ గేమ్స్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి వి ఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపొందిన అధ్యాపకులకు గురుపూజోత్సవం రోజున బహుమతులు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

సిఐగా వెంకట్రావు బాధ్యతలు

ప్రజాశక్తి-ఉదయగిరి



ఉదయగిరి సిఐగా వెంకట్రావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ వెంకట్రావు మాట్లాడుతూ గుంటూరు నుండి బదిలీపై రావడం జరిగిందన్నారు. సర్కిల్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు పెద్దపీట వేస్తానన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని అమల్లో ఉంచి ప్రజలతో మమేకమవుతామన్నారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహిస్తున్న వేల్పుల గిరిబాబును విఆర్‌కు బదిలీపై వెళ్లారన్నారు.

బాధితులను ఆదుకోవడం సామాజిక బాధ్యత

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్రంలో తుపాను వల్ల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా సంభవించిన వరదలు వల్ల ఆపదలో ఉన్న ప్రజలను ఆదుకోవడం మన ప్రాథమిక సామాజిక బాధ్యత కర్తవ్యమని జిల్లా జెఎసి చైర్మన్ మన్నేపల్లి పెంచలరావు పేర్కొన్నారు. బుధవారం నగరంలోని ఎన్‌జిఒ హోంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎపిలో వరద బాధితులను ఆదుకునేందుకు ఉద్యోగ సంఘాల జెఎసి నేతలు భారీ విరాళం ప్రకటించారన్నారు. ఉద్యోగుల సెప్టెంబర్ జీతంలో ఒక రోజు బేసిక్ పే ద్వారా రూ.120 కోట్లు సిఎం సహాయనిధికి విరాళం ఇస్తున్నట్లు ప్రకటించారన్నారు. పెన్షనర్లు కూడా ఈ విరాళంలో భాగమైనట్లు పేర్కొన్నారు. ఈ మేరకు అంగీకార పత్రాన్ని జెఎసి నేతలు కేవి శివారెడ్డి, విద్యాసాగర్ తదితరులు సిఎం చంద్రబాబును కలిసి అందజేశారన్నారు. వరద సహాయం నిమిత్తం మొత్తం 8లక్షల మంది ఉద్యోగులు, పెన్షనర్లు విరాళం అందజేయడం సంతోషకరమన్నారు. భారీ వరదల కారణంగా పంటలు, ప్రభుత్వ, ప్రయివేట్ ఆస్తులకు అపార నష్టం వాటిల్లిందనీ బాధిత ప్రజలను వారి స్థలాల నుండి పునరావాస కేంద్రాలకు తరలించడంలో ప్రభుత్వం తీసుకుంటున్న సమర్థవంతమైన చర్యల వల్ల మానవ నష్టం చాలా తక్కువగా చోటు చేసుకుందన్నారు. విజయవాడ నగరంతో సహా కొన్ని ప్రాంతాలు నేటికీ నీటిలోనే మునిగిపోయి సాధారణ స్థితికి రాలేదని తెలిపారు. రోడ్లు తెగిపోవడం, విద్యుతు లేకపోవటం, ప్రజారవాణా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని ఉద్యోగస్తులు, ఉపాధ్యాయులు, కార్మిక పెన్షనర్లు గ్రామసచివాలయ సిబ్బంది నుండి ఒకరోజు మూల వేతనాన్ని సెప్టెంబర్ నెల జీతం నుండి మినహాయించి, దానిని రాష్ట్ర ఖజానాకు జమ చేయవలసిందిగా అన్ని శాఖలకు అవసరమైన సూచనలను అందించవలసిందిగా రాష్ట్ర జెఎసి నాయకత్వం ముఖ్యమంత్రిని కలిసి వినతి పత్రాన్ని అందజేసిందన్నారు. సిఎంను కలిసిన వారిలో ఎ.పి.జెఎసి చైర్మన్ కెవి శివారెడ్డి, సెక్రటరీ జనరల్ జి.హృదయ రాజు, పశ్చిమ కృష్ణ అధ్యక్షులు ఎ.వి. సాగర్ ఉన్నారన్నారు. రాష్ట్ర జెఎసి నాయకులకు జిల్లాలోని ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లకు గ్రామ సచివాలయ సిబ్బందికి హృదయ పూర్వక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, వైద్య ఆరోగ్య శాఖ ఎంప్లాయిస్ నాయకులు ఆంజనేయ వర్మ, ఎఎన్ఎం అసోసియేషన్ నాయకులు చిన్నమ్మ, జిల్లా పరిషత్ మినిస్టీరియల్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు పెంచలయ్య, విద్యాశాఖ మినిస్టీరియల్ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్, ఫార్మసిస్ట్ అసోసియేషన్ నాయకులు మధు, ఎపిజిఎల్ఐ జిల్లా కార్యదర్శి సురేష్, ఎన్‌జిఒ ఆర్గనైజింగ్ కార్యదర్శి రామకృష్ణ, నెల్లూరు నగర అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.



విరాళాలు సేకరిస్తున్న సిపిఎం నాయకులు

సిపిఎం ఆధ్వర్యంలో విరాళాల సేకరణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

విజయవాడలో వరద బీభత్సంతో జలదిగ్బంధంలో చిక్కుకుపోయిన బాధితుల కోసం బుధవారం సిపిఎం పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆర్‌టిసి బస్టాండ్ నుండి మున్సిపల్ బస్టాండ్ వరకు నాయకులు విరాళాలు సేకరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి కొప్పోలు డేవిడ్‌రాజు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గంటా లక్ష్మీపతి, సిపిఎం నాయకులు ఆత్మకూరు నాగయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సంధాని, ఎపి రైతుసంఘం మండల అధ్యక్షులు కృష్ణమోహన్, డివైఎఫ్ఐ నాయకులు నందా శీను, పద్మమ్మ, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

100రోజుల పనిదినాలు కల్పించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలోని జాబ్ కార్డు కలిగిన ప్రతిఒక్క కుటుంబానికి 100 రోజులు పని కల్పించాలని ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ అన్నారు. బుధవారం ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది, క్షేత్ర సహాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్ మాట్లాడుతూ కొలతల ప్రకారం వేతనదారులతో పనిచేయించి ప్రభుత్వం నిర్ణయించిన రూ.300 వేతనం పొందే విధంగా సాంకేతిక సహాయకులు క్షేత్ర సహాయకులు, అవగాహన కల్పించాలని కోరారు. ఆగస్టు 23వ తేదీన నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలలో గుర్తించిన లేబర్ కాంపోనెంట్ పనులకు సంబంధించిన అంచనాలను త్వరగా రూపొందించి మంజూరు కోసం డ్రామా కార్యాలయానికి పంపాల్సిందిగా సిబ్బందికి సూచించారు. పండ్ల తోటల పెంపకంనకు చిన్న, సన్నకారు రైతులకు తెలియపరచి ఆసక్తిగల రైతులకు తెలియపరచి ఎన్ఆర్ఇజిఎస్ పథకం ద్వారా అంచనాల రూపొందించి వారికి లబ్ధిచేకూర్చే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో ఇంజనీరింగ్ కన్సల్టెంట్, సాంకేతిక సహాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్

సైబర్‌నేరాల నివారణపై అవగాహన



మాట్లాడుతున్న ఎస్ఐ శ్రీనివాసరావు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని కదిరినాయుడుపల్లి హైస్కూల్లో సైబర్ నేరాలు డ్రగ్స్ నివారణపై బుధవారం విద్యార్థులకు ఎస్ఐ కె.శ్రీనివాస రావు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాలు, డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సెల్‌ఫోన్‌ల వల్ల కలిగే అనర్థాలు, విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఫోన్‌లలో ఒటిపి, పేటిఎం, గూగుల్ పే, ఫోన్ పే, ఈకెవైసిలను అప్‌డేట్ చేయమని వచ్చే మెస్సేజ్‌లకు స్పందించ కూడదన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని, ఉన్నత ఉద్యోగాలు సాధించాలని మహిళలు చిన్నపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలు అరికట్టాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

సామర్థ్యం పెంపుపై ఒక్కరోజు శిక్షణ

ప్రజాశక్తి-ఉదయగిరి



విఎఎడబ్ల్యూ, యుహెచ్ఎఎల్, యుఎస్ఎలకు ఒక్కరోజు సామర్థ్య పెంపుపై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సహాయ వ్యవసాయ సంచాలకులు పి.చెన్నారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ గురువారం స్థానిక స్త్రీశక్తి భవనంలో జరిగే కార్యక్రమానికి సీతారామపురం, ఉదయగిరి, మర్రిపాడు, దుత్తలూరు, వరికుంటపాడు మండలాల్లో పనిచేసే రైతుసేవా కేంద్రాలలో పని చేస్తున్న గ్రామ వ్యవసాయ ఉద్యానవనం సిరికల్చర్ సహాయకులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా వనరుల కేంద్రం నుంచి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ప్రతిఒక్కరూ పాల్గొని వారి అందించే సలహాలు సూచనలు తీసుకొని గ్రామాలలో రైతులకు అందుబాటులో ఉండాలన్నారు.

ఘాట్‌రోడ్డు నిర్మాణం జరిగేనా..!

ప్రజాశక్తి-ఉదయగిరి



మాట్లాడుతున్న నాయకులు

కొండ కింద గ్రామాల ప్రజల కల నెరవేరేనా.. అని రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మండల పరిధిలోని బండగానిపల్లి పంచాయతీ ప్రజలతో రైతుసంఘం జిల్లా నాయకులు కాకు.వెంకటయ్య మాట్లాడారు. ఎందరో నాయకులు ప్రభుత్వం మారుతున్న కొండ కింద గ్రామాల ప్రజల తలరాతలు మారడం లేదన్నారు. ఈ ప్రాంత గ్రామాల ప్రజలకు రవాణా విద్య వైద్యం సౌకర్యం కలగానే మిగిలిపోతుందని ఈ ప్రాంత ప్రజలు ఈ దుర్భర పరిస్థితుల నుండి బయటపడే మార్గం నేటికీ గుంతలమయంతో ప్రాణాంతక మార్గంగా దర్శనమిస్తూ ఎందరో ప్రాణాలు యాక్సిడెంట్లకు నిదర్శనంగా మిగిలిందన్నారు. ఇలాంటి ఈ మార్గంపై ఈ గ్రామాల ప్రజల ఇబ్బందులను నూతన ప్రభుత్వమైన గుర్తించి ఆగిన రోడ్డును పూర్తి చేసి కొండకింద గ్రామాల ప్రజల కలను నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.

చవితి ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి

ప్రజాశక్తి-ఉదయగిరి

వినాయక చవితి మహోత్సవాలకు అనుమతులు తప్పనిసరి అని ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ వినాయక ఉత్సవాలకు సంబంధించిన అన్ని రకాల అనుమతుల మంజూరు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందుబాటులోకి సింగిల్ విండో విధానాన్ని తీసుకువచ్చిందన్నారు. గతంలో ప్రజలు అగ్నిమాపక, పురపాలక, విద్యుత్, పోలీసు శాఖల నుంచి నిరభ్యంతర ఎన్ఒసి పత్రం తీసుకోవాల్సి ఉండేదని, దానికోసం ప్రజలు ఆయా శాఖల చుట్టూ తిరగాల్సి ఉండేదన్నారు. ఈ ఏడాది ప్రజలకు సులభతరంగా వెసులుబాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ సింగిల్ విండో క్లియరెన్స్ విధానాన్ని రూపొందించిందన్నారు. జిల్లాలో గణేష్ ఉత్సవాలను నిర్వహించదలిచివారు ఈ సింగిల్ విండో విధానంలో 7995095800 అనే వాట్స్ యాప్ నెంబర్ ద్వారా లేదా https://ganeshutsav.net అనే వెబ్‌సైట్‌లో వివరాలను నమోదును చేసుకోవచ్చున్నారు. అనుమతులు పొందేవారు ముందుగా ఫోన్ నెంబర్ 7995095800 వాట్సాప్‌కు హాయ్ అని టైప్ చేసి పంపాలని, తరువాత ఫోన్ చేసిన వారికి లింక్ వస్తుందని, ఆ లింక్‌పై క్లిక్ చేసిన తరువాత మీకు ఒటిపి వస్తుందని, ఆ తరువాత అప్లికేషన్ కోసం గూగుల్ ఫారం ఓపెన్ చేసి అందులో ఉన్న కాలమ్స్‌ను పూర్తి చేసి సబ్మిట్ చేయాలన్నారు. అనంతరం మీకు పోలీస్ వారు పరిశీలించి చేసిన అనంతరం సింగిల్ విండో పద్ధతి ప్రకారం పర్మిషన్ మంజూరు అవుతుందన్నారు. https://ganeshutsav.net అనే వెబ్సైట్‌లోని https://ganeshutsav.net/applicationStatusలో గణేష్ మండపం ఏర్పాటు చేయదలచిన కమిటీ సభ్యుల వివరాలు, మండపం ఏర్పాటు చేసే ప్రదేశం, ఏ పోలీసు స్టేషన్ పరిధిలోకి వస్తుంది.. విగ్రహం ఎత్తు, మండపం ఎత్తు, విగ్రహ ప్రతిష్ట ఏ రోజు జరుగుతుంది, నిమజ్జనం ఎక్కడ ఏ సమయంలో చేస్తారు, ఏ వాహనం ద్వారా నిమజ్జనం చేస్తారు.. వంటి వివరాలను నమోదు చేసి దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు సంబంధిత పోలీసు స్టేషన్ ఎస్.హెచ్.ఒ ఎస్ హెచ్ ఒ కి వెళుతుందన్నారు. ఎస్.హెచ్.ఒ ఆధ్వర్యంలో పురపాలక శాఖ, అగ్నిమాపక శాఖ విద్యుత్ శాఖల సిబ్బంది ఒక బృందంగా ఏర్పడి మండపం ఏర్పాటు చేసే ప్రదేశాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించి సానుకూలంగా ఉంటే క్యూఆర్ కోడ్‌తో కూడిన నిరభ్యంతర పత్రం జారీ చేస్తారన్నారు. పరిశీలన వెంటనే నిరభ్యంతర ఎన్ఒసి పత్రాన్ని జారీ చేస్తారని నిబంధనలతో కూడిన క్యూఆర్ కోడ్‌ను లేమినేషను చేసి, ఉత్సవ మండపంలో తనిఖీలు చేపట్టేందుకు వచ్చే అధికారులకు అందుబాటులో ఉంచాలన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి

ప్రజాశక్తి-సంగం : వినాయక చవితి సందర్భంగా విగ్రహాలు ఏర్పాటు చేసే వారు తప్పనిసరిగా సింగిల్ విండో విధానం ద్వారా అనుమతి తీసుకోవాలని సిఐ వేమారెడ్డి తెలియజేశారు. వినాయక విగ్రహాల ఊరేగింపు సందర్భంగా మైకులు, డీజేలు ఏర్పాటు చేస్తే చలానా కట్టి అనుమతి పొందాలన్నారు. వినాయక చవితి ఉత్సవాల్లో అవాంఛనీయ సంఘటనలు జరిగితే కమిటీ బాధ్యత వహించాలన్నారు. ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి వేడుకలు నిర్వహించుకోవాలని తెలిపారు.



వినాయక మట్టి ప్రతిమలను అందజేస్తున్న దృశ్యం

మట్టి వినాయక విగ్రహాలను వాడాలి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని అదాని కృష్ణపట్నం పోర్టు సిఇఒ జిజె రావు సూ చించారు. బుధవారం పోర్టులో 15 వందల మట్టి గణపతి విగ్రహాలను ఉద్యోగులు, కార్మికులకు పంపి ణీ చేశారు. ఈ సందర్భం గా సిఇఒ జిజే రావు మాట్లాడుతూ వినాయక చవితి వేడుకల్లో పర్యావ రణానికి హాని కలగకుండా వేడుకల ను నిర్వహించు కోవాలని ఉద్యోగులను కోరారు. అందులో భాగంగానే ఆదాని కృష్ణపట్నం పోర్టు ఈ హెచ్ ఎ స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశామన్నారు. ప్రతి ఒక్కరూ మట్టి వి నాయ కుని పూజించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. పిఓపి వినాయక విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేయడం వలన నీరు కలుషితం అ వుతుందన్నారు. అలా కాకుండా మట్టి విగ్రహాలను పూజించ డం వలన ఎటువంటి హాని ఉండదని తెలిపా రు. కార్యక్రమంలో సిఓఓ రాజన్ బాబు, ఈ హెచ్ ఎస్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ జ్యోతి, జి.వేణుగోపాల్ ,గణేష్ శ ర్మ, వేణుగోపాల్ రెడ్డి, మృత్యుంజయరామ్, ఈ హెచ్ ఎస్ టీం వివిధ విభాగాల హెచ్వోడీలు, పోర్టు ఉద్యోగు లు, కార్మికులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి.

ప్రతేడాది గణపతి నవరాత్రులను అత్యంత వేడుకగా జరుపుకోవాలి. ప్రజలు వీధి, వీధి కూడళ్లలో అతి భారీ వినాయక విగ్రహాలను " పర్యా వరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వాడరాదు. ఇతర హానికర రసాయ నాలు కలిసిన విగ్రహాలను " పోటీగా ఏర్పాటు చేసుకుని 5 నుంచి 9 రోజుల దాకా కమిటీలుగా ఏర్పడి, కోలా హలంగా జరుపుతుంటారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ఇతర పర్యావరణానికి



కీడు కలిగించే వివిధ రసాయనాలతో తయారుచేసే విగ్రహాల నుంచి మనం పీల్చే ప్రాణవాయువు , ఆక్సిజన్ ను కలుషితం చేసే ప్రమాదం ఉంటుంది. విగ్రహాలను తాకినపుడు , మరీముఖ్యంగా ' నిమజ్జనం ' చేసే నదులు ,బావులు ,చెరువు లు , చివరకు సముద్రంతోసహా విషతుల్యం అవుతుంది. భక్తి కన్న ప్రాణం మిన్న. ప్రాణం మీదకు తెచ్చుకునే పద్ధతులను మానే యాలి.కాబట్టి ప్రజలు తమ ఇళ్లవద్ద , వీధి కూడళ్లలో వినాయక చవితి పూజకు " పర్యావరణ హితం కలిగించే మట్టి వినాయక ప్రతిమలనే " తెచ్చుకుని పూజలు చేసుకుని , తమ ఆరోగ్యాలను , సమాజం ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. అగ్నిప్ర మాదాలు జరగకుండా చూడాలి.సాయంత్రం వేళల్లో ప్రదర్శించే సాంస్కతిక కార్యక్రమాల్లో సినీ-రికార్డింగ్ డాన్సులను అశ్లీల అర్ధనగ్న రీతిలో ప్రదర్శించరాదు. సాంస్కతిక కాలుష్యాన్ని కూడా కలుగకుండా ఉత్సవ కమిటీలు చూడాలి. మద్యపానం చేసి, నిమజ్జనం నాడు వేడుకల్లో ఎవరూ పాల్గొనకుండా జాగ్రత్త వహించాలని జె వివిఅధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు.

సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు

ప్రజాశక్తి-కావలి

సీజనల్ వైరల్ వ్యాధుల వలన జ్వరాలు, దగ్గు,జలుబు, విపరీతమైన ఒళ్ళు నొప్పులు, ఇంకా ఇతర వ్యాధులతో ప్రజలు ఇబ్బంది లుపడుతున్నారని,వాటిని అరికట్టాలని బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో ఆర్డిఒ వి. కే. శీనానాయక్‌కు వినతిపత్రం అందజేశారు.అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ పట్టణంలో ప్రజలకు ఇప్పటికే వైరల్ జ్వరాలు, జలుబు, దగ్గు,ఒళ్ళునొప్పులు, ఇంకా ఇతరవ్యాధులతో ఇబ్బందులు



వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

పడుతున్నారన్నారు.వైద్యం కోసం ప్రయివేటు ఆసు పత్రులకు వెళితే, వేలరూపాయలు ఖర్చు అవుతుందన్నారు. ఇది పేదలకు చాలా భారమైన విషయమన్నారు. ప్రజలకు తగు వైద్యం ప్రభుత్వమే అందించాలని పేదలపై భారంపడకుండా చూడాలన్నారు.ముఖ్యంగా పట్టణంలో మురుగు గుంటలలో ఆయిల్ బాల్స్, కాలువలలో పిచికారి,రోడ్ల వెంబడి బ్లీచింగ్, దోమల నిర్మూలనకు ఫాగింగ్ లాంటి చర్య లను చేపట్టాలన్నారు.శుభ్రమైన మంచినీటిని అం దించాలని, ఇంకా వర్షాలు కురిసే పరిస్థితులు ఉన్నందున, వైరల్ జ్వరాలు, అంటు వ్యాధులు ప్రభలకముందే తగు జాగ్రత్తలు ప్రభుత్వం,అధికారులు తీసుకో వాలన్నారు.ఈ వైరల్ వ్యాధులను అరికట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్యక్రమ ంలో సిపిఎం నాయకులు జి.మధుసూదన్ రావు, బి.కృష్ణయ్య, పి.తిరుపాలు, ఎం. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కోడూరు బీచ్‌లో నిమజ్జనాలు నిషేధం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

వేళాంగణి మాత ఉత్సవాల నేపథ్యంలో తోటపల్లిగూ డూరు మండలం, కొత్త కోడూరు బీచ్‌లో వినాయక విగ్ర హాల నిమ్మజ్జనాలు నిషేధించినట్లు ఎస్ఐ వీరేంద్ర బాబు తెలిపారు. ఈ నెల 7, 8, 9 తేదీలలో వేళంగిణి మాత ఉత్సవాలు జరుగ ుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసు కోవడం జరిగిందని చెప్పారు. దాంతో ఈ మూ డు రోజులు ప్రజలు కోడూరు బీచ్ లో కాకుండా ఇతర ప్రాంతాలైన కాటేపల్లి బీచ్ లో గానీ, మైపాడు బీచ్‌లో గాని, ఇతర ప్రాంతాలలో ఉన్న చెరువుల్లోగాని నిమజ్జనం చేసుకోవాలని కోరారు. వేళంగణి మాత ఉత్సవాలు ముగిసిన అనంతరం కోడూరు



బీచ్ లో నిమజ్జనాలు చేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ మేరకు మండల ప్రజలు సహకరించా లని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు.

సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలి

ప్రజాశక్తి-కావలి.

కావలి తహశీల్దారు కార్యాలయంలో ఆఫీసు సబార్డినేట్‌గా పని చేసిన గిరిజన ఉద్యోగి చలంచర్ల సాయిబాబా ఉద్యోగ విరమణ విషయంలో అధికారులు తప్పులు చేశారని, దీనిని నుంచి తప్పించుకునేందుకు ఆయనను బలి చేసేం దుకు ప్రయత్నాలు చేస్తున్నార ని"యానాదులసంక్షేమసంఘం" రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య పేర్కొన్నారు. బుధవారం స్థానిక జర్నలిస్టు క్లబ్ లో



మాట్లాడుతున్న యానాదుల సంఘం నాయకులు

సాయిబాబా తో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగికి సంబంధించిన ఎస్.ఆర్. ఎస్టాబ్లిష్మ మెంట్ క్లర్క్ ఆధీనంలో ఉంటుందని, అలాంటప్పుడు ఇతరులు దిద్దేందుకు అవకాశం ఎలా ఉంటుందని ప్రశ్నించారు.డ్రాయింగ్ ఆఫీసర్ జీతాల బిల్లు ఎలా పెట్టాడని, వీరిపై చర్యలు తీసుకోకుండా గిరిజన ఉద్యోగిపైనే కేసు పెట్టడం ఏమిటని నిలదీశారు. దీని వెనుక లక్షలు చేతులు మారినట్లు తెలుస్తుందని ఆరోపించారు.ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి భాద్యు లందరిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిచో 9వ తేదీ నుంచి కావలి ఆర్డిఒ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాని కల మురళీ, ప్రధాన కార్యదర్శి మాకానిరవీంద్రబాబు, మహిళా అధ్యక్షురాలు చెంబేటి ఉష, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శులు తిరివీధి సతీష్ చంద్ర,చలంచర్ల కలుగోలమ్మ, కత్తి ఆదిశేషయ్య పాల్గొన్నారు.

నిత్యావసర ధరలు తగ్గించాలి


ప్రజాశక్తి-కావలి.

నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు తగ్గించాలని, కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపిఐ జాతీయ సమితి పిలుపులో బాగంగా కావలి బ్రిడ్జి సెంటర్ ల్లో సిపిఐ ఆద్వర్యంలో బుధవారం ప్రచార కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ నిత్యం నిత్యా వసరవస్తువుల ధరలు చుక్కల నంటుతు న్నాయన్నారు. నిత్యావసర వస్తువులతోపాటు, కూరగాయల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని తెలిపారు. పేద, సామాన్య, మధ్య తరగతి ప్రజలు "ఏం కోనేట్టు- ఏంతినేట్టు లేద"ని,పెట్రోల్, డీజిల్ వంట గ్యాస్, ధరలను కేంద్రంలోని మోడ ీ ప్రభుత్వం ఇబ్బడిముబ్బడిగా పెంచింద ్నారు.పేదల అదాయం పెరగ కుండా ధరలు విపరీతంగా పెరగడంతో ప్రజా జీవనం అస్తవ్యస్తంగా మారుతోం దన్నారు.అధిక ధరలు తగ్గింపు హామీలు ఎన్నికల ప్రచారానికే పరిమితమయా ్యయన్నారు.ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులను ఇవ్వాల్సిన ప్రభుత్వాలు నాసిరకం బియ్యం పంపిణీతో సరిపెట్టేస్తు న్నారన్నారు.



నినాదాలు చేస్తున్న సిపిఐ నాయకులు

కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ సర్కార్ కార్పొరేట్, గుత్త పెట్టుబడిదారుల అడుగులకు, మడుగులొత్తుత్తు పాలన సాగిస్తోందే తప్ప! ప్రజా జీవన ప్రమాణాల పెరుగుదలకు ఏ మాత్రమూ ప్రయత్నించటం లేదన్నారు.కొత్త రేషన్ కార్డుల మంజూరుకు జనాభా లెక్కల తో ముడిపెడుతూ రేషన్ కార్డులు కుదించే యోచనలో ప్రభుత్వాలు న్నాయన్నారు. పేదరిక నిర్మూలనతోపాటు ప్రజలకు పౌష్టికాహారం అందించే బాధ్యత నుండ ి ప్రభుత్వాలు తప్పుకునేందుకు చూస్తున్నా యన్నారు.2011 జనాభా ప్రాతిపదికన దేశవ్యాప్తంగా 80.48 కోట్లు రేషన్ కార్డులుం డగా మనరాష్ట్రంలో అంత్యోదయ కార్డులతో కలిపి 89.25 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయన్నారు.2024 దేశంలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకొని, ఎదురుచూస్తున్న వారు 13 కోట్లకుపైగా ఉన్నారన్నారు. కేంద్రంలో అధికారం చేపట్టిన 100 రోజుల్లో ధరల భారాలు తగ్గిస్తామంటూ 2014 ఎన్నిక లకు ముందు నరేంద్ర మోడీ ఇచ్చిన హామీలు 10 ఏళ్ల దాటినప్పటికి అమలుకు నోచుకోలేదన్నారు.ధరల స్థిరీకరణ నిధి రైతుల పంటల కు గిట్టుబాటు వంటి హామీలు ఏ ఒక్కటీ నేరవేర్చలేదన్నారు. జన జీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్న అధిక ధరలను అరి కట్టి పెరిగిన ధరలను తగ్గించా లన్నారు.ధరల స్థిరీకరణకు బడ్జెట్ లో తగు నిధులు కేటాయించి సక్రమంగా వినియోగిం చాలని అర్హులైన వారందరికి రేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్ట పరచి కేరళ తరహాలో నిత్యావ సర వస్తువులను సబ్సిడీ రేట్లకే చౌకడిపోల ద్వారా అందించాలన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని రేషన్ కార్డుదారులకు ఈకేవైసి ప్రక్రియ సులభ తరం చేసి, సరైన ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయ కులు బలిజేపల్లి వేంకటేశ్వర్లు, దమ్ము దర్గాబాబు, పి బోసు,కె నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



అదాని వరల్డ్ స్కూల్‌కు ఎడ్యుకేషనల్ ఎక్స్ లెన్స్ అవార్డు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

అదాని వరల్డ్ స్కూల్ ఈ విద్యా సంవత్సరానికి గాను అ రుదైన ఎడ్యుకేషనల్ ఎక్సలెన్స్ అవార్డు -2024 దక్కిం దని పాఠశాల ప్రధానో పాధ్యాయులు సత్యనారాయణ సిరియాల తెలిపారు. ఈ సందర్భగా బుధవారం ఏర్పా టు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లా డుతూ ఆదాని వరల్డ్ పాఠశాలలో సృజనాత్మకతో కూడిన వి ద్యావిధానాంతో విద్యార్థులకు విద్యాభోదన జరుగుతోం దని తెలిపారు. విద్యార్థి అవగాహన స్థాయిని పరిగణ లోకి తీసుకొని ప్రణాళికతో కూడిన విద్యను అందిస్తున్నామని చెప్పా రు. ఆధునిక ల్యాబ్ సౌకర్యంతో విద్యార్థులలో ఆలోచన పెంపొందించే దిశలో ప్రయోగాత్మక విద్యను అందించడంలో అదానీ వరల్డ్ స్కూల్ ముందుందని తె లియజేశారు. విశాలావైన తరగతి గదులు, ఆహ్లాద వాతావరణంలో వ్యక్తిగత శ్రద్ధతో, నూతన సాంకేతిక విద్య తో విద్యాభోదన జరుగుతుందని తెలియజేశా రు. విశాలమైన ఆటల మైదానంలో విద్యార్థుల మానసి క ఎదుగుదలతో పాటు శారీరక ఎదుగుదలతో కూడిన క్రీడల్లో నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారని తెలిపారు. అందుకు చెస్, తైక్వాండ్, లాంగ్ జంప్, కోకో, వాలీబాల్ వంటి క్రీడల్లో తమ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణిస్తుండడం నిదర్శనమని హెచ్ఎం సత్యనారాయణ సిరియాల పేర్కొన్నారు. అంతేకాక విద్యార్థులకు నాణ్య త, మంచి పోషకాలతో కూడిన భోజనం సదుపాయం క లిపిస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో ఆదాని వరల్డ్ స్కూల్ కు అత్యంత అరుదైన ఎడ్యుకేషనల్ ఎక్సలెన్స్ అవార్డు గౌరవం దక్కడం గర్వకారణం అన్నారు. అవా ర్డు దక్కేందు కోసం కషి చేసిన అధ్యాపక, సహోపాధ్యా య బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులకు తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేయశారు.



అక్రమణాలను తొలగించండి

ప్రజాశక్తి-విడవలూరు

మండల పరిధిలోని ఊటుకూరు గ్రామ సమీపంలోని పెన్నా నది పొర్లు కట్టలను మలిదేవి పూర్లు కట్టలను ధ్వంసం చేసి రొయ్యలు సాగుచేస్తున్నారని అక్రమణలు తొలిగించి కట్టలను బలోపేతం చేయాలని టిడిపి నాయకుడు బెజవాడ వంశీ కృష్ణారెడ్డి బుధవారం ఆర్డిఒ శీనా నాయక్‌ను కోరారు. పెన్నా నది పొర్లు కట్టలను ఆర్డిఒ పరిశీలించారు. సందర్భంగా వర్షాలు విస్తారంగా కురుస్తు న్నాయని వరదల నుంచి కాపాడాలని గ్రామ స్తులు ఆయనని కోరారు.ఇందుకు సానుకూ లంగా స్పందించిన పెన్నా పొర్లు కట్టలను బలోపేతం చేస్తామని. సర్వే నిర్వహించి ఆక్రమణలు జరిగి ఉంటే వాటిని తొలగిస్తామని హామీ ఇచ్చారు కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

'మెడికవర్'లో ఉపాధ్యాయులకు ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించనున్నట్లు మెడికవర్ సూపర్ స్పెషాలిటీ వైద్యశాల యాజమాన్యం వెల్లడించింది. నేడు జరిగే ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని వారికి పూర్తి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిం చనున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వ, ప్రయివేట్ ఉపాధ్యాయులు నెల రోజుల పాటూ జరిగే ఈ ఉచిత వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. బుధవారం నగరంలోని రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో మెడికవర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సెంటర్ హెడ్ డాక్టర్ ధీరజ్ రెడ్డి, మెడికవర్ కేన్సర్ ఇనిస్టిట్యూట్ సెంటర్ హెడ్ డాక్టర్ బింధు రెడ్డి సమక్షంలో ఉచిత వైద్య పరీక్షలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ విధినిర్వహణలో ఒత్తిడి గురౌతున్న ఉపాధ్యాయుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించేందుకు మెడికవర్ వైద్యశాల యాజమాన్యం ముందుకు రావడం అభినందనీయమన్నారు. డాక్టర్ ధీరజ్ రెడ్డి, డాక్టర్ బింధు రెడ్డి మాట్లాడుతూ నేటి నుంచి నెల రోజుల పాటూ ఉపాధ్యాయులకు 5830 / - రూపాయల విలువైన 25 రకాల వైద్య పరీక్షలను పూర్తి ఉచితంగా నిర్వహిం చనున్నామన్నారు. వైద్య పరీక్షలతోపాటు కార్డియాలజీ, గైనకాలజీ, జనరల్ ఫిజీషియన్ కన్సల్టేషన్ ఉచితంగా అందజేస్తున్నామన్నారు. కంప్లీట్ బ్లడ్ పిక్చర్ తెలిపే 18 రకాల టెస్టులు, బ్రెస్ట్ స్క్రీనింగ్, బ్లడ్ గ్రూపింగ్ టెస్ట్, ఈఎస్ఆర్, బ్లడ్ షుగర్ టెస్ట్, ఈసీజీ, అల్ట్రా సౌండ్ స్కానింగ్, పిఎపి పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తామన్నారు. టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, మెడికవర్ హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ సతీష్, పిఆర్వో చందు వర్మ పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ శ్రీధర్‌రెడి తదితరులు

కందుకూరు సబ్ కలెక్టర్‌గా శ్రీ పూజ

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు సబ్ కలెక్టర్‌గా శ్రీపూజ బుధవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. 2022 బ్యాచ్ ఐఎఎస్‌కు ఎంపికైన శ్రీ పూజను కందుకూరు సబ్ కలెక్టర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు శ్రీపూజ సబ్ కలెక్టర్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న శ్రీ పూజ